
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
28 జూన్ 2024
పేజీలు : 08




# ఖాతాదారుల సంక్షేమానికై పనిచేయాలి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ఖాతాదారుల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం పనిచేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో "ది పాల మూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్" నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత మూడు దశాబ్దాలుగా ఏవిధమైన ఒడిదుడుకులు లేకుండా ఖాతాదారులకు సేవలందిస్తున్న వారిని ఆయన అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే ను కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కండె కుమారస్వామి, కార్యవర్గ సభ్యులు కొండా చక్రధర్ గుప్త, నాగయ్య, గుండ వెంకటేశ్వర్లు, కన్నయ్య శెట్టి, నాగజ్యోతి, రామగిద్ద జ్యోతి, పుల్లా శ్రీనివాస్, బెజ్జుగం రాఘవేంధర్, రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

## ప్రతీ బాలిక చదువుకునేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**




జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టి, ప్రతి బాలికా చదువుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో బేటి బచావో- బేటి పడావో, బచ్ పన్ బచావో ఆందోళన్, చైల్డ్ మ్యారేజ్ ఫ్రీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బాలికల విద్యకు పెద్దపీట వేసిన ప్రభుత్వం ప్రతి బాలిక చదువుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలో బాలికా మండలిని ఏర్పాటు చేసి బాల్య వివాహాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు, శిక్షణల తర్వాత ఆరు నెలలలో మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ తెలిపారు. గత కలెక్టర్ కోయ శ్రీ హర్ష బాల్య వివాహాల నిర్మూలన కోసం చేపట్టిన అన్ని రకాల చర్యలను యదావిధిగా కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా బీబీఏ డైరెక్టర్ వినయ్ సింగ్ మాట్లాడుతూ బాలిక విద్యకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. లైంగిక వేధింపులపై సర్వే నిర్వహిస్తామని ఆయన తెలుపగా, సర్వేకు టైం లైన్ ఉందా అని కలెక్టర్ అడిగారు. 200 మందితో బాలిక మండలి ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సీ.డబ్ల్యూ చైర్మన్ అశోక్ శ్యామల, జి సిడిఓ పద్మ నళిని, డిపిఓ సుధాకర్ రెడ్డి, విజయ్ కుమార్, జిల్లా మహిళా సాధికారిత సమన్వయకర్త నరసింహులు, సిడిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, చైల్డ్ హెల్ప్ లైన్, ఐసిపిఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడండి

## అధికారులు నిబద్దతో పని చేయాలి



### మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే

**కల్హేర్ జూన్ 27 (జనంసాక్షి)**

అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి నిబద్దతో పని చేసి ఇబ్బందుల్లేకుండా చూడాలని నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం నాడు మండల కేంద్రమైన కల్హేర్ ఎంపీడీఓ సమావేశం మందిరంలో ఎంపీపీ గుర్రపు సుశీల అధ్యక్షతన మండల సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా పథకాలను ప్రవేశ పెట్టి అందిస్తున్నట్లు తెలిపారు. అందుకు అధికారులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అధికారులు కుంటి సాకులతో దుమ్మా కొట్టొద్దని, ఇక నుంచి ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు ఉండొచ్చని, అందుకు అధికారులు సైతం అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే ఎవరైనా భూములు కబ్జా చేస్తే వారిని ఎట్టి పరిస్థితిలోనూ వదలబోమని హెచ్చరించారు. ప్రభుత్వ భూమిని రికార్డులు తారుమారు చేసి ఎవరెవరో పేర్ల మీద ధరణిలో ఎక్కించారో పరిశీలించి వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. 2లో..

# భరోసా నూతన భవనాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**గద్వాల నడిగడ్డ, జూన్ 27 (జనం సాక్షి)**

జిల్లా కేంద్రం లోని రెవెన్యూ కాలనిలో నూతనంగా నిర్మాణం అయిన భరోసా భవనాన్ని జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ గుణ శేఖర్ తో కలిసి పరిశీలించారు. 2 కోట్లతో నిర్మించిన భవన నిర్మాణం పూర్తి కావచ్చినందున త్వరలో ప్రారంభించేందుకు భవనాన్ని సిద్ధం చేయాలని భరోసా ఇంచార్జి ఎస్సై అరుణకి సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల సిఐ బీమ్ కుమార్, భరోసా కో ఆర్డినేటర్ శివాని తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల విద్యాసామర్థ్యాలు మెరుగుపడాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**చిలప్ చేడ్ జూన్ 27 (జనం సాక్షి)**

జిల్లా పరిషత్ పాఠశాల అంగన్వాడి కేంద్రం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు కలెక్టర్ చిలప్ చేడ్ జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చదువులో వెనుకబడినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తించారు. వెంటనే ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ సబ్జెక్టుల వారీగా బోధన నైపుణ్యాలు మెరుగుపడాలని తద్వారా పిల్లలకు ఉత్తమ ఫలితాలు ఉంటాయని చెప్పారు. ఒక నెల గడువులోపు బోధనా విధానాల్లో మార్పు రావాలని మళ్లీ క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థుల సామర్థ్యాల్లో వ్యత్యాసం కనపడకూడదని ఆదేశించారు. అనంతరం చిల్పిచెడు గ్రామంలోపర్యటించి బడి బయట పిల్లలు ఎవరైనా ఉన్నారా స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి చిన్నపిల్లలకు అందుతున్న పౌష్టికాహారం వివరాలను సంబంధిత అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో మూడు సంవత్సరాలు నిండిన చిన్నపిల్లలను అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విట్టల్, మాజీ ఎంపీపీ వినోద దుర్గారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నులిపురుగుల నివారణ అందరి బాధ్యత..!

**హుస్నాబాద్, జూన్ 27(జనంసాక్షి)**
నులిపురుగుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని హుస్నాబాద్ పట్టణం 19వ వార్డు కౌన్సిలర్ బొజ్జ హరీష్ అన్నారు.గురువారం 19వ వార్డు అంగనివాడి కేంద్రం వద్ద పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు వార్డు కౌన్సిలర్ అధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నులిపురుగుల నివారణ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని సూచించారు.ఈ మాత్రల ద్వారా ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవని,19 సంవత్సరాల లోపు వయస్సు వారు తప్పకుండా వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగని వాడి టీచర్ సునీత, ఆశ కార్యకర్త రజిత, అయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కట్టు కాలువకు మరమ్మతులు చేయించండి

**హత్నూర: జూన్ 27 (జనం సాక్షి)**
మండలంలోని మల్కాపూర్ గ్రామ పెద్ద చెరువులోకి వరద నీటిని మోసుకొచ్చే కట్టు కాలువకు మరమ్మతులు చేయించాలని ఆ చెరువు ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు.కట్టు కాలువకు గండిపడి తెగిపోవడం వలన వరద నీరంతా వృధాగా పోయి చెరువులోకి చుక్క నీరు రావడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయమై గత రెండేళ్లుగా నీటి పారుదల శాఖ ఏఈ కి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ధ్వంసమైన కట్టు కాలువకు మరమ్మతులు చేయించి చెరువులోకి వరద నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడండి

మొదటి పేజీ తరువాయి..
అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం పూర్తవుతున్న సందర్భంగా శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నర్సింహారెడ్డి, ఎంపీపీ గుర్రపు సుశీల, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీనివాసులు, జిల్లా కో ఆప్షన్ అలీ, వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి, ఎమ్మార్వో వెంకటేశ్వర రావు, ఎంఈఓ శంకర్, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పేట సైనిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి

### కేంద్ర మంత్రి బండి సంజయ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు.గురువారం నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు పి.శ్రీనివాసులు ఢిల్లీలో మంత్రి బండి సంజయ్‌ని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గతంలో నారాయణపేటకు మంజూరైన సైనిక్ స్కూల్ గత ప్రభుత్వం స్థలం చూపకపోవడంతో తరలించారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ జిల్లాలో తను పాదయాత్ర చేసిన సందర్భంగా ఈ సమస్య తన దృష్టికి వచ్చిందని తప్పకుండా సైనిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాసులు తెలిపారు.

# కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి-సురేష్‌లకు ఘన సత్కారం

**కోహెడ జూన్ 27:(జనం సాక్షి ):**
సిద్దిపేట జిల్లా కార్యాలయంలో కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి -సురేష్ లను రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు లు ఘనంగా సత్కరించారు.గురువారం సిద్దిపేట జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ సమావేశం మీటింగ్ లో ఎంపీపీలు, జెడ్పీటీసీల పదవి కాలం ముగిస్తున్న సందర్భంగా కోహెడ మండలం ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ లను బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు లు మాట్లాడుతూ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ కోహెడ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. మెరుగైన సేవలను ప్రజలకు అందించారని అదేవిధంగా రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ప్రజలలో ఉంటూ ప్రజలకు మంచి సేవలు అందించాలని వారు అన్నారు.అనంతరం కోహెడ ఎంపీపీ కొక్కులకీర్తి -సురేష్ బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ ల మంత్రి పొన్నం ప్రభాకర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కీర్తి సురేష్ మాట్లాడుతూ మా పదవి కాలం ముగింపు సందర్భంగా మా సేవలను అభినందించి మమ్ములను శాలువాతో సత్కరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌కి ,మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్ల రాజేశ్వరరావు ,కొత్త ప్రభాకర్ రెడ్డి కలెక్టర్ మను చౌదరి, జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కిక్ బాక్సింగ్ చాంపియన్‌కు ఎస్పీ అభినందనలు

**సంగారెడ్డి జూన్ 27 (జనం సాక్షి)**
ఆల్ ఇండియా కిక్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో చాంపియన్‌గా నిలిచిన హోంగార్డ్ కుమారుడు రఘువంశి ని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అభినందించారు. పూణె లోని ఛత్రపతి శివాజీ స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా కిక్ బాక్సింగ్ టోర్నమెంట్ లో చాంపియన్‌గా నిలిచినందుకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గత నెలలో పూణెలోని ఛత్రపతి శివాజీ స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా కిక్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో 27 రాష్ట్రాలకు చెందిన బాక్సర్లు పోటీ పడగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన రఘువంశీ తండ్రి ముత్యం (హోమ్ గార్డ్), చాంపియన్‌గా నిలవడం జరిగిందన్నారు. హోమ్ గార్డ్‌గా విధులు నిర్వహిస్తూ తన కొడుకును చాంపియన్‌గా చూడాలన్న తన తండ్రి కల రఘువంశీ నెరవేర్చరన్నారు. రఘువంశీ తండ్రి ముత్యం, అక్షర పాఠశాల, సంగారెడ్డిలో 6 వ తరగతి చదువుతు, స్థానిక వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంగారెడ్డి లో మాస్టర్ పోచయ్య వద్ద గత 2-సంవత్సరాలుగా శిక్షణ తీసుకోవడం జరుగుతుందన్నారు.




## విద్యార్థులు చదువులోరాణిస్తే మంచి భవిష్యత్తు

### ఎంపీడీవో విశ్వేశ్వర్



**వెల్దుర్తి జూన్ 27 (జనం సాక్షి)**
చదువులో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని వెల్దుర్తి ఎంపీడీవో విశ్వేశ్వర అన్నారు గురువారం మండలం రామంతపూర్ తండా ప్రభుత్వ పాఠశాలలో గురువారంజిఎంఆర్ వరలక్ష్మి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వేశ్వర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుకొని విద్య ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులచే అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ ఉపాధ్యాయులు ఉదయశ్రీ, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జీఎంఆర్ స్టాఫ్ ప్రవీణ్ కుమార్, చరణ్ కుమార్ వాలంటీర్స్ శాంతి, పోచాలు, గ్రామ ప్రజలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అందు బాటులో ఎరువులు..!

**న్యాల్ కల్, జూన్ 27( జనం సాక్షి)**
ఖరీఫ్ సీజన్ 2024 కు గాను రైతులకు పంపిణీ చేసేనందుకు అవసరమగు వివిధ రకాల ఎరువులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని న్యాల్ కల్ సహకార సంఘం చైర్మన్ సిద్దిలింగయ్య స్వామి అన్నారు. గురువారం సహకార సంఘం పరిధిలోని పలు రైతులకు చెరువులను పంపిణీ చేశారు. ఈ మేరకు జిల్లా సహకార సంఘం స్థానిక కేంద్రానికి డీఏపి 100 బస్తాలు, యూరియా 335, కంప్లెక్స్100 చొప్పున కేంద్రానికి వచ్చాయన్నారు. రూ:1330 బస్తా డీఏపి, యూరియా బస్తాధర రూ: 275, కంప్లెక్స్ ధర రూ:1130 చొప్పున రైతులకు పమణి చేయనున్నట్లు చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పడకండి బస్వరాజు, రైతులు ఉన్నారు.





## కళ్యాణాలక్ష్మి చెక్కుల పంపిణీ

**కంగ్టి జూన్ 27( జనం సాక్షి)**
నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి, మనూర్, నగల్గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్ ,సిర్గాపూర్ మండలాలకి చెందిన 101 మంది కళ్యాణాలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులు శాసన సభ్యులు పట్లోళ్ల సంజీవ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు లబ్ధిదారులు మధ్యవర్తులకు ఒక్క పైసా కూడా ఇవ్వవద్దని ఎవరైనా అడిగితే నా వద్దకు వచ్చి నేరుగా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, ఎంఆర్ఓలు ,వివిధ మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పెంచుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమం

### మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి కృష్ణ

**వెల్దుర్తి జూన్ 27 (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు పెన్షన్లను పెంచుతామని ఇచ్చిన హామీలో జూలై నెల నుండి పెంచకపోతే ఉద్యమం చేస్తామని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కృష్ణ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూజులై ఒకటో తేదీ లోపు పెన్షన్లు వేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరుబాట చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా జిల్లాలు మండలాలలో రాస్తారోకోలు ఉద్యమాలు చేపడతామని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలలో ఆరు గ్యారంటీలలో మహాలక్ష్మి పథకంలో ఫ్రీ బస్సు తప్ప ఏ ఒక్కటి నెరవేర్చలేదని మిగతా పథకాలు చేసేవరకు టిఆర్ఎస్ బిజెపి సిపిఎం సిపిఐల ఆధ్వర్యంలో పోరుబాటఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.



# వజ్రోత్సవ వన మహోత్సవంలో జిల్లాలో 30 లక్షల 87 వేల మొక్కలు నాటాలన్నదే లక్ష్యం



**జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి**

**మహబూబ్ గర్ బ్యూరో (జనం సాక్షి)**

ప్రభుత్వం జులై మొదటి వారంలో వజ్రోత్సవ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాలని నిర్ణయించిందని, అందుకుగాను జిల్లాలో మొక్కలు నాటుటకు అన్ని శాఖల అధికారులు సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. గురువారం మహబూబ్ నగర్ పట్టణంలో కె.సి.అర్ ఏకో పార్క్‌లో జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లాలో వజ్రోత్సవ వన మహోత్సవం కార్యక్రమంలో 30 లక్షల 87 వేల మొక్కలు నాటుటకు లక్ష్యంగా నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నర్సరీలు, నర్సరీల్లో మొక్కల లభ్యత పై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 441 జి.పి. నర్సరీ లు, 9 అటవీ శాఖ నర్సరీలు, మున్సిపాల్టీల్లో 6 నర్సరీలలో మొక్కలు అందుబాటులో ఉన్నట్లు సంబంధిత అధికారులు కలెక్టర్ కు తెలిపారు. జిల్లాకు నిర్ణయించిన లక్ష్యంను వివిధ శాఖల వారీగా విభజించి లక్ష్యాలు కేటాయించినట్లు ఆమె తెలిపారు. జిల్లాలోని ఆయా ప్రభుత్వ శాఖలకు కేటాయించిన లక్ష్యం ప్రకారం జులై మొదటి వారంలో నిర్వహించే వజ్రోత్సవ వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ సత్యనారాయణ, డిఅర్‌డిఓ నర్సింహులు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి

**శ్రీరంగాపూర్ జూన్ 27 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండలంలో జరిగిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ గాయత్రి గారి ఆధ్వర్యంలో ఎంపీడీవో రవీందర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశము ప్రారంభించడం జరిగినది. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మరియు జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి మరియు జెడ్పిటిసి డిసిసిబి అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు సమావేశానికి హాజరై గతంలో సర్వసభ్య సమావేశంలో తీర్మానించిన వాటిని పునర్ సమీక్ష నిర్వహించరు.



తెలంగాణ రాష్ట్ర ప్రాణాలిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెలచిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను క్రమం తప్పకుండా ఒకదాని తర్వాత ఒకటి ఇంప్లిమెంట్ చేస్తూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయుటకు అసెంబ్లీలోఏకగ్రీవంగా ఆమోదించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని కులాల వారికి సరైన ప్రోత్సాహం ఇస్తూ వారి కుటుంబాలను బలోపేతము చేయుటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నాయని జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, జెడ్పిటిసి డిసిసిబి అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, తాసిల్దార్ మురళి గౌడ్, ఎంపీఓ రాజు, ఈఓఆర్డి పరమేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు ఎల్ల స్వామి యాదవ్, పి అశోక్ కుమార్ రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

# జిల్లా మత్స్యకారుల మొదటి కార్యవర్గ సమావేశం

**ఎ.కాంత్ కుమార్ ముదిరాజ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా మత్స్యకారుల కార్యాలయంలో జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు ఎ.కాంత్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ అధ్యక్షతన మత్స్యకారుల మొదటి కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేప పిల్లల టెండర్స్ నోటిఫికేషన్ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి అన్నారు,మరియు జిల్లాలోని పలు గ్రామ సొసైటీలలో ముదిరాజులకు మత్స్య సహకార సభ్యత్వం చేయడం గురించి, సభ్యత్వం ఉన్న సభ్యులకు గల ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద ఇన్సూరెన్స్ వివరాలు గురించి డిస్టిక్ ఫిషరీస్ ఆఫీసర్ రాణా ప్రతాప్ ని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నీరటి నరసింహ నాయుడు మరియు డైరెక్టర్స్ హనుమంతు, రామకృష్ణ, ఆనంద్, పెద్ద విజయ్, ఆంజనేయులు,



సరిత,వెంకటేష్, ఎదురింటి శ్రీనివాసులు,ఉషనప్ప పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్..!

**తూప్రాన్ జూన్ 27( జనం సాక్షి):**

కార్యకర్తలకు అండగా ఉండి పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని రాష్ట్ర మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాపరెడ్డి తెలిపారు మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు నీటిలో ఒకే గ్రామానికి చెందిన పిట్ల బాలేష్, పిట్లవెంకటేష్ మృతిచెందడంతో మృతులకు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున టిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా నుండి ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున 4 లక్షల ప్రమాద బీమా చెక్కులను మృతుల కుటుంబ సభ్యులు పిట్ల మౌనిక మరియు పిట్ల మంగమ్మకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలన్నారు,



పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని కాపాడుకునేది ఒక కార్యకర్తలు మాత్రమే అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా సభ్యత్వలు కలిగిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో 97 వేల సభ్యత్వాలు చేయడం జరిగిందన్నారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో వివిధ ప్రమాదాలలో మృతి చెందిన 354 మందికి దాదాపు ఒక్కొక్కరికి రెండు లక్షల చెప్పుతో ఏడు కోట్ల రూపాయలను బిఆర్ఎస్ ప్రమాద బీమా నుండి అందించడం జరిగిందన్నారు,దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల గురించి ప్రమాద బీమా లాంటి సౌకర్యాన్ని కేసీఆర్ కల్పించి కార్యకర్తలకు కుటుంబానికి అండగా ఉంటున్నారు అన్నారు, భవిష్యత్తు టిఆర్ఎస్ పార్టీదే అన్నారు ఎవరు కూడా అధైర్య పడవద్దు అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాని సత్యనారాయణ గౌడ నరసింహ రెడ్డి, ఎంపిటిసి సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు, కృష్ణ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీశైలం, శ్యామ్, అహ్మద్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు



# బాధితులకు నష్టపరిహారం చెక్కులను అందించిన ఎమ్మెల్యే

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గొర్రెలకు, బర్రెలకు విద్యుత్ శాఖ నుండి వచ్చిన నష్టపరిహారం చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఎమ్మెల్యే గారి నుండి విద్యుత్ శాఖ నుంచి వచ్చిన నష్టపరిహారాన్ని అందుకున్నవారు జమిస్తాపూర్ సత్తయ్య కు 7 వేలు, ఒబులాయపల్లి నర్సింహులు 40 వేలు, క్రిష్ణయ్య కు 14 వేల నష్టపరిహారం అందించినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎడిఇ మద్దిలేటి, ఇంచార్జీ ఎఇ (రూరల్) వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు వీడ్కోలు పలికిన సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు

**వీపనగండ్ల జూన్ 27 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు విద్యార్థులు మరియు అదేవిధంగా సహచర ఉపాధ్యాయులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ... మేము ఎక్కడ ఉన్నా విద్యార్థులు భవిష్యత్తులో మంచి ప్రణాళికతో చదివి జీవితంలో గొప్పవారు కావాలని కోరుకుంటామని అన్నారు. ఉపాధ్యాయులు ఎక్కడ ఉన్నా విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచిస్తారని వారు అన్నారు. బదిలీ అయినా ఉపాధ్యాయులకు కమలమ్మ, గౌసియా బేగం మంజులత లకు పూల బొకేలతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# బడి మానేసిన విద్యార్థినికి కౌన్సిలింగ్

## సీఆర్పీ వెంకటేష్

**వీపనగండ్ల జూన్ 27 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలోని మీసాల లావణ్య తండ్రి మీసాల జానకి రాముడు మన విద్యార్థి ఇంట్లో పరిస్థితులు సరిగా లేకపోవడంతో గత సంవత్సరం విద్యార్థి పాఠశాలను మధ్యనే వదిలేయడం జరిగింది. విషయం తెలుసుకున్న సీఆర్పీ వెంకటేష్ మరియు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థిని తల్లితో మాట్లాడి తల్లికి మరియు విద్యార్థికి కౌన్సిలింగ్ నిర్వహించి చదువుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించడంతో విద్యార్థిని తల్లి తిరిగి పాఠశాలలో చేర్పించడానికి ఒప్పుకోవడం జరిగింది. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థి లావణ్యను ఏడవ తరగతిలో చేర్పించారు. పాఠశాలకు వెళ్తున్న కూతురిని చూసి తల్లి చాలా సంతోష పడింది.



## కాలువలు శుభ్రంగా ఉండాలి

### డిపిఓ రమణమూర్తి

**ఆత్మకూర్ వనపర్తి జూన్ 27 (జనం సాక్షి)**
అమర చింత మండలం సింగంపేట గ్రామంలో గురువారం ఉదయం జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కాలువను రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ వ్యాధులు వస్తున్నాయి కావున ఎప్పటికప్పుడు కాల్వలు శుభ్రం చేసుకుని, పరిసరాలు ప్రజల శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని కాలువను శుభ్రం చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శివయ్య, గ్రామ కార్యదర్శి భాస్కర్ గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్‌ను కలిసిన జెడ్పీ కోఆప్టెడ్ మెంబర్ ఉస్మాన్

**వనపర్తి, జూన్ 27 (జనం సాక్షి):**
వనపర్తి జిల్లా పరిషత్ కోఆప్టెడ్ మెంబర్ మహ్మద్ ఉస్మాన్ బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కలిశారు. త్వరలో పదవీకాలం ముగియనున్న ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు తదితర ప్రజా ప్రతినిధులు మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి అధ్వర్యంలో ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ను కలిసినట్లు ఉస్మాన్ తెలిపారు. గత ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిందని దిగులు చెందాల్సిన అవసరం లేదని, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్ళీ విజయ కేతనం ఎగురేస్తారని కేసీఆర్ వెల్లడించినట్లు చెప్పారు.

## అతిథి అధ్యాపకులకుల నియామకానికి దరకాస్తులు ఆహ్వానం

### ఎస్ వీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విద్యారాణి

**బిజినేపల్లి జూన్ 27 (జనం సాక్షి)**
బిజినపల్లి మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ విద్యార్థులకు భోధించేందుకు అతిథి అధ్యాపకులకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పొలిటికల్ సైన్స్ -1, కంప్యూటర్ సైన్స్-1, సంస్కృతం-1, బిఏ(ఎల్)తెలుగు-1, తెలుగు-1 పోస్టులకు గాను అర్హత కలిగిన అభ్యర్థులు జులై 1 సోమవారం సాయంత్రం 4 గంటల లోపు నేరుగా కళాశాలలో పూర్తి బయోడేటాతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పి.జి లో 55 శాతం పర్సెంటేజ్ తో పాటు పి.హెచ్ డి, నెట్, సెట్ , బోధనా అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అప్లై చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ తేదీని ఫోన్ ద్వారా తెలియజేస్తామని తెలిపారు.




# పర్యావరణాన్ని రక్షించుకుందాం..!

## కృష్ణ సాగర్‌ను సన్మానించిన రావుల

**వనపర్తి, జూన్ 27 (జనం సాక్షి):**
పర్యావరణాన్ని రక్షించుకోవడాన్ని అందరం బాధ్యతగా తీసుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి పిలుపు నిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కొరకు పోలీస్ డిపార్టుమెంటుకు చెందిన కృష్ణ సాగర్ చేపట్టిన పాదయాత్రకు రావుల చంద్రశేఖర్ రెడ్డి గురువారం 44వ జాతీయ రహదారిపై స్వాగతం పలికి ఆయనను సన్మానించారు . కృష్ణ సాగర్ తో కలిసి మొక్కలు నాటారు .ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేపట్టి ప్రజలను చెట్లు పెంచడానికి జాగృతం చేయడం అభినందనీయం అన్నారు. వాయు కాలుష్యంతో సమతుల్యత దెబ్బతింటున్నదని, దీని ప్రభావంతో కరువు కాటకాలు వస్తున్నాయని అన్నారు. పాదయాత్రకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.



# పలువురిని పరామర్శించిన మాజీ ఎంపీ రావుల

**వనపర్తి, జూన్27 (జనం సాక్షి):**
అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న పట్టణ ప్రముఖ నర్సింగ్ హోంల అధినేతలైన డాక్టర్ బి రమేశ్ బాబు, డాక్టర్ మురళీధర్‌లను మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి గురువారం వారి నివాస గృహాల్లో పరామర్శించారు. సమాజంలో ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేస్తున్న మీలాంటి వారు ఆరోగ్యంగా ఉండాలనీ కోరుకుంటున్నాను అని అన్నారు.కొద్ది రోజుల క్రితం మృతి చెందిన మర్రికుంట శ్రీను తండ్రి చీర్ల బుచ్చన్న దశదిన ఖర్మలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. సత్తార్ టీచర్ తండ్రి ఎత్తం కరీం పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సాహితీవేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ గారి మాతృ మూర్తి, మాజీ సర్పంచ్ అనసూయమ్మ మృతి పట్ల ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. రావుల వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, నందిమల్ల రమేష్,ఎం. డి గౌస్, రమేష్ చంద్ర, వహీద్, మర్రి కుంట శ్రీను, దేవార్ల నరసింహ, రాజేందర్, కొత్తకోట బాలయ్య ఉన్నారు.



# చిన్నారిని సన్మానించిన కొత్వాల్



**వనపర్తి, జూన్27 (జనం సాక్షి):**
6 ఏళ్ల వయస్సులో హాఫిజా కోర్సు (పవిత్ర ఖురాన్ కర్తస్థం) పూర్తి చేసిన చిన్నారి సయ్యదా షారిష్ ముబీన్‌ను రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఘనంగా సన్మానం చేశారు. శాలువాలతో సత్కరించారు. చిన్నవయస్సులో ఖురాన్‌ను కంఠస్థం చేసి హాఫిజా అవడం అభినందనీయమని అన్నారు. మహబూబ్ నగర్ షాసాబ్‌గుట్టకు చెందిన మహ్మద్ హైదర్‌అలీ మనుమరాలు సయ్యదా షారిష్ ముబీన్ పవిత్ర ఖురాన్‌ను కంఠస్థం చేసి హాఫిజా కోర్సు పూర్తి చేశారు. తల్లి జరీష్ తబస్సుం కూడా హాఫిజా ఆలిమా కోర్సు చేయడంతో కూతురిని కూడా ఈ కోర్సు చేయడానికి ప్రోత్సహించారు. దీంతో చిన్నారి ముబీన్ నాలుగన్నరేళ్లలో పవిత్ర ఖురాన్‌ను కంఠస్థం చేసి ప్రారంభించి తన 6 ఏళ్ల వయస్సులో హాఫిజా కోర్సు పూర్తి చేయడం విశేషం. కార్యక్రమంలో హాఫీజ్‌సలీం, హైదర్‌అలీ, అజ్మత్‌అలీ, వాజిద్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చంద్రబాబు మద్దతు ఇస్తే ఉద్యమిస్తాం

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య

**వీపనగండ్ల జూన్ 27 (జనం సాక్షి)**
ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాలల పై వివక్ష చూపుతూ వర్గీకరణ చేస్తా అని అనడం తగదు అని,గతంలో చంద్రబాబు చేసిన ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టి వేసిందని మాల మహానాడు జాతి అధ్యక్షులు జి చెన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం సీఎం చంద్రబాబు జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తానని అంటున్నాడు మాల మహానాడు ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య మాల మహానాడు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో అన్ని జిల్లాలలో అంబేద్కర్ విగ్రహాల ముందు నిరసన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకుడు గోపూజ రమేష్, మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బైండ్ల శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బంగి ఆనంద్ కుమార్, మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ గోకుల్ కళ్యాణ్, జెట్టి గిరి,భాను,ఓబులేష్, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.






## పుస్తకాల పంపిణీ

**నాగర్ కర్నూల్ ఆర్సీ జూన్ 27(జనం సాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జడ్‌పిహెచ్ఎస్ హై స్కూల్‌లో విద్యార్థులకి స్కూల్ యూనిఫార్మ్, నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలుని విద్యార్థులకి అందించిన ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి. అనంతరం మాట్లాడుతూ, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని విద్యార్థులకి సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజ్యమాన్యం, 24 వార్డ్ కౌన్సిలర్ నిజాం 13వ వార్డ్ కౌన్సిలర్ శ్రీను, కొండ నాగేష్, పాపి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు దినేష్, నాగరాజు, నానిగౌడ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన రాజేందర్ రెడ్డి

**నారాయణపేట జిల్లా (జనం సాక్షి):**
నారాయణపేట మండలం కోటకొండ గ్రామములో గురువారం పార్టీ సీనియర్ నాయకులు వెంకట్రాములు గౌడ్ సోదరుడు ఈడిగి చెన్నప్ప గౌడ్ హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# భర్తను నరికి చంపిన భార్య

**పుల్కల్ జూన్ 27 (జనం సాక్షి)**

మద్యం మత్తులో కన్నా కూతుర్నే చూడకుండా ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డ సొంత భర్తను గొడ్డలితో నరికి చంపిన భార్య చౌటకూరు మండల పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన మానయ్య ఇందిరా వీరికి ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం పెద్ద కూతు రూ వివాహం చేశారు ఇట్టి జంట సంగారెడ్డి పట్టణంలో అడ్డకూలీగా పనిచేస్తూ జీవనం కొనసాగించారు. గత సంవత్సరం అనారోగ్యంతో పెద్ద కూతురు భర్త చనిపోవడంతో కూతురు తల్లిగారి వద్దనే ఉంటుంది దీంతో మానయ్య మద్యానికి బానిసై తరచూ ఆ కుటుంబంలో గొడవలు జరగడంతో ఆది చూడలేక భరించలేక ఉన్న ఒక్క కుమారుడు మానసికంగా కుంగిపోయి గత సంవత్సరం క్రితం ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు దీంతో ఆ కుటుంబంలో గొడవలు మరింత పెరిగాయి అని పోలీసులు తెలిపారు.



అనునిత్యం వీరు గొడవలు పడేవారని గ్రామస్తులు తెలిపారు మానయ్య పుల్కల్ మండలం పోచారం గ్రామానికి చెందిన వ్యక్తి గత 30 సంవత్సరాల క్రితం సుల్తాన్పూర్ గ్రామానికి ఇల్లరికం వచ్చాడు వీరి కాపురం కొంతకాలం సజావుగా సాగింది ఒక్కసారిగా కన్నా కొడుకు చనిపోవడం అంతలోనే పెద్ద కూతురి భర్త చనిపోవడంతో అత్తగారి ఇంటి వద్ద ఉండవలసిన కూతురు తమ ఇంటి వద్దనే ఉండి పోవడంతో అట్టి బాధను తట్టుకోలేక ఈ మధ్యకాలంలో మద్యానికి బానిసై తరచూ ఆ కుటుంబంలో గొడవలు మొదలయ్యాయి రోజు లాగానే బుధవారం రాత్రి మానయ్య మద్యం సేవించి రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వచ్చి తలుపులు తీయమని తన భార్య అయిన ఇందిరకు అరవడంతో అట్టి శబ్దం విన్న భార్య తలుపులు తీసింది మద్యం మత్తులో ఉన్న మానయ్య తన భార్యతో గొడవకు దిగాడు అది గమనించిన పెద్ద కుమార్తె దగ్గరికి వచ్చి అమ్మను ఎందుకు తిట్టుతున్నావు కోట్టుతున్నావు అంటూ తండ్రిని బెదిరించడంతో మద్యం మత్తులో ఉన్న తండ్రి కన్నా కూతుర్నే చూడకుండా ఆమెపై లైంగిక దాడికి దిగడంతో అది చూసిన భార్య ఇంట్లోలో ఉన్న గొడ్డలితో తల్లి కూతుళ్లు ఇద్దరు కలిసి గొడ్డలితో ఒక్కసారిగా గొంతు నరకడంతో మానయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని గ్రామస్తులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తల్లి కూతుర్లను అదుపులోకి తీసుకున్నారు. చనిపోయిన మానయ్య మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు మానయ్య బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని పుల్కల్ పోలీసులు తెలిపారు.

# విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోండి



## ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 27 (జనం సాక్షి)**

నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధికారులకు సూచించారు. గురువారం సదాశివపేట పురపాలక సంఘం పాలకవర్గం సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరైనారు. నూతన చైర్పర్సన్గా బాధ్యతలు చేపట్టిన అపర్ణ శివరాజ్ పాటిల్ అధ్యక్షతన జరిగిన సమావేశం సాదాసీదాగా కొనసాగింది. సమావేశంలో సభ్యులు పలు అంశాలపై చర్చించి తీర్మానం చేశారు. ముఖ్యంగా వార్డులలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే వర్షాకాలం దుష్ట వ్యాధులు ప్రబలించకుండా వార్డులలో పరిశుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. పట్టణంలో ఎక్కడ కూడా నీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ నెంబర్లు,మున్సిపల్ ఏఈ రాజేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

**కొండపాక,జూన్,27(జనం సాక్షి):**



మండలంలోని విశ్వనాథ్ పల్లిలో గౌడుగు చంద్రం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్,మాజీ మండల రైతు కోఆర్డినేటర్ ర్యాగళ్ల దుర్గయ్య, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు కోడెల మల్లేశం యాదవ్, స్వామి, ఐలయ్య, కృష్ణ తదితరులు ఉన్నారు.

# కానిస్టేబుల్ వెంకట్ సిద్దిపేట త్రీటౌన్కు బదిలీ

**చేర్యాల జూన్ 27 (జనంసాక్షి) :**



గత 5సంవత్సరాలుగా చేర్యాల పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న వెంకట్ సిద్దిపేట జిల్లా పరిధిలోని 3టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్లారు. ఈసందర్భంగా కానిస్టేబుల్ వెంకట్ మాట్లాడుతూ.. ఈ ప్రాంత బిడ్డగా 5 సంవత్సరాల నుండి తమకు సహకరించిన పోలీస్ సిబ్బంది, మీడియా మిత్రులు, రాజకీయ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పలువురు ఆయన సేవలను అభినందించారు.



# సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**కొమురవెల్లి జూన్ 27 (జనం సాక్షి)**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జూన్ 30న జులై 1 తేదీన మండల కేంద్రంలో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులకు జిల్లాలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని ప్రస్తుత రాజకీయ నాయకులు సేవాభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహిస్తుందని జిల్లాలో అనేక ఉద్యమాలు నిర్వహించి పలు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేసిందని గుర్తు చేశారు. మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్ కృష్ణారెడ్డి, అత్తిని శారద అరుణ్ కుమార్, మండల కమిటీ సభ్యులు తాడూరు మల్లేశం, తేలు ఇస్తారి, బక్కెల్లి బాలకిషన్ ఆరుట్ల రవీందర్, కానుగుల రాజు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు



# గంజాయి అమ్మితే కఠిన చర్యలు

**సంగారెడ్డిప్రతినిధి, జూన్ 27(జనంసాక్షి)**

గంజాయి అమ్మితే కఠిన చర్యలు తప్పవని మెదక్ డివిజన్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపరిండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం అక్రమంగా ఎండు గంజాయి చేపడుతున్నట్లు నమ్మదగిన సమా చారం మేరకు గ్లాండ్ ఫార్మా కంపెని, పాశమైలారం దగ్గర వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో పాశమమైలారం అనుమానాస్పద వ్యక్తి దగ్గర తన ద్విచక్ర వాహనం పై ఎండు గంజాయితో పాటు పట్టుబడ్డాడు. ద్విచక్ర వాహనం ను తనిఖీ చేయగా 350 గ్రాములు ఎండు గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. అనంతరం సదరు పట్టుబడిన వ్యక్తి వివరాలు రాజ్ కుమార్ సింగ్ ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడని ప్రస్తుతం పాశమైలరం గ్రామంలో నివసిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ అలీం, కానిస్టేబుల్లు గోపాల్, రామారావు, సతీష్లు పాల్గొన్నారు.



# పోతిరెడ్డి పల్లిలో డీఎల్ పీఓ విచారణ

## గ్రామ పంచాయతీ రికార్డుల స్వాధీనం

**చేర్యాల జూన్ 27 (జనంసాక్షి) :**

చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటి, నల్ల పన్నుల విషయంలో 2016 సంవత్సరంలో 2,43,103 రూపాయలు పక్కదోవ పట్టాయని పేర్కొంటూ సీపీఐ మండల కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్ రెడ్డి కొద్ది రోజుల క్రితం సిద్దిపేట కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా గురువారం గ్రామ పంచాయతీని సిద్దిపేట డీఎల్పీఓ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి అనంతరం స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# వాహనాల తనిఖీ

**చిలప్ చేడ్ జూన్ 27 (జనంసాక్షి):-**

మండలంలోని చిట్కుల్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. జిల్లా ఎస్పీ బాలస్వామి ఆదేశాల మేరకు ఏఎస్ఐ మిస్బావుద్దిన్ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహనలపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా వాహనాల వెంబడి ఉండాలనిఅన్నారు,అలాగే కొందరు తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తున్నారని మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వారి పైన వారి తల్లిదండ్రుల పైన తప్పనిసరిగా కేసు నమోదు అవుతుందని గుర్తు చేశారు, కారులో వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆయనతో పాటు పోలీస్ సిబ్బంది కూడా ఉన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల జూన్ 27 (జనం సాక్షి):**
చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు మెతింద్ల శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో మృతిచెందగా, చేర్యాల పట్టణ సహాయ కార్యదర్శి బురగోని తిరుపతి తండ్రి మృతిచెందగా గురువారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వారి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట బీఆర్ఎస్ మండల నాయకులు శ్రీధర్ రెడ్డి, నాగేశ్వరరావు, మల్లేశం, అంజయ్య, చంటి, కనకయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం కెసిఆర్‌ను కలిసిన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కౌడిపల్లి నర్సాపూర్ (జనం సాక్షి)**
మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను కలిసేందుకు ఎర్రవల్లిలోని కెసిఆర్ ఫామ్ హౌస్‌కు బిఆర్ఎస్ కార్యకర్తలతో భారీ ఎత్తున బయలుదేరి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధిపై పలు సూచనలు చేస్తూ ప్రభుత్వం లేదని ఎవరు దిగులు చెందకూడదు, అధైర్యపడవద్దని పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని కార్యకర్తలకు తెలియజేశారు.



## విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి

### విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే డాక్టర్ కృష్ణమూర్తి

**వట్పల్లి జూన్ 27 (జనం సాక్షి)**
ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని హోప్ న్యూరో అండ్ కార్డియాక్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్,కృష్ణమూర్తి విద్యార్థులకు సూచించారు. గురువారంవట్పల్లి మండలంలోని భూత్పూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగాస్టడీ మెటీరియల్ అందజేశారు. అనంతరం డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు టీవీలకు సెల్ఫోన్ లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి పెట్టిపై చదువులకు వెళ్లేలా ప్రయత్నం చేయాలనిసూచించారు. విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. అనంతరం డాక్టర్ కృష్ణమూర్తిని ఎంపీడీవోను, అడ్వకేట్ కార్తీక్‌ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

# కొమ్మూరిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

### మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

**చేర్యాల జూన్ 27 (జనం సాక్షి):**
జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆరుట్ల వినీత్, ఎండీ జహురుద్దీన్ అన్నారు. గురువారం చేర్యాల మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. జనగామ నియోజకవర్గ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతాపరెడ్డిని విమర్శించే నైతిక హక్కు ఇతర పార్టీలకు లేదని స్పష్టం చేశారు. చేర్యాల మత్తడి స్థలం పోరాటంలో కొమ్మూరి నాయకత్వంలో పనిచేసిన కొంతమంది నేతలే ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరు ఏమిటో ఈ ప్రాంత ప్రజలకు తెలుసని వారి దందాలు, బ్లాక్ మెయిల్ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ యూత్ మండల నాయకులు బుడిగె రమేష్, నీలం చింటు, భూమని బాలరాజు, తుమ్మలపల్లి సంతోష్, బుట్టి చందు, శ్రీకాంత్, మేర్గోజు శ్రీధర్, మహేందర్ రెడ్డి, ఉడుత బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కోఆప్షన్ సభ్యునికి ఘన సన్మానం

**దౌల్తాబాద్ జూన్ 27(జనం సాక్షి )**
జెడ్పిటిసి, కోఆప్షన్ సభ్యులుగా 2019 సంవత్సరంలో ఎన్నికైన విషయం తెలిసిందే కాగా2024 పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా గురువారం జిల్లా కేంద్రమైన సిద్దిపేట పట్టణంలో దౌల్తాబాద్ కోఆప్షన్ సభ్యులైన సయ్యద్ రహీముద్దీన్ ను జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేయడం జరిగిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ రహీముద్దీన్ అన్నారు. చూస్తుండగానే ఐదు సంవత్సరాల



పదవీకాలం కళ్ళ ముందు కరిగిపోయింది అన్నారు.ఐదు సంవత్సరాల్లో మండలానికి అప్పటి తాజా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వంలో సుమారుగా మండలానికి 80 లక్షల రూపాయల నిధులతో మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. అదే మాదిరిగా మరిన్ని సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రోజా శర్మ సిద్దిపేట, దుబ్బాక ఎమ్మెల్యేలు హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## భారీ బ్లాస్టింగ్‌తో విద్యుత్ పరికరాలు ధ్వంసం



**కొండపాక, జూన్ 27(జనం సాక్షి):**
భారీ బ్లాస్టింగ్ ద్వారా కరెంట్ స్తంభాలు, ట్రాన్స్ఫారం ధ్వంసమైన సంఘటన మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ సృజల స్రవంతి వాటర్ సప్లై కాల్వను ఆనుకొని ,అదనపు కాలువ నిర్మాణం కోసం మెగా కంపెనీ గ్రామ శివారులో వ్యవసాయ బావుల వద్ద రైతులకు, సంబంధిత ఎలాంటి సమాచారం లేకుండా భారీ బ్లాస్టింగ్ నిర్వహించడంతో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు ఒక్కసారిగా ఉలిక్కిపడుతూ భయభ్రాంతులకు గురయ్యారు. మెగా కంపెనీ బ్లాస్టింగ్ దాటికి విద్యుత్తు ఒక ట్రాన్స్ఫార్మర్ రెండు విద్యుత్ స్తంభాలు, విద్యుత్తు తీగలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.కొన్ని వ్యవసాయ మోటర్లు కాలిపోయాయి. మూడు గంటల పాటు వ్యవసాయ విద్యుత్‌కు అంతరాయం కలిగిందని కంపెనీ అధికారులతో ఫోన్ లైన్‌లో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**వనపర్తి, జూన్27 (జనం సాక్షి):**
ప్రభాస్ నటించిన కల్కి మూవీ విడుదల సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ చైర్మన్ మరియు ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ వనపర్తి ప్రధాన కార్యదర్శి సాయి తేజ సహకారంతో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సాయి తేజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుగా రావాలని, భయపడకూడదని,రక్తదానం చేయడం వల్ల రక్తం తీసుకున్న వారి కంటే ఇచ్చిన వారికే ఎక్కువ శారీరక ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు. మన శరీరంలో రక్తం శాతం 14 కు మించి ఉండరాదని, రక్తం ఎక్కువగా ఉంటే గుండెపోటు, అధిక కొవ్వు తో కూడిన రోగాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి రక్త దానం చేయడం వల్ల సమాజానికి మరియు మనకు కూడా ఎన్నో లాభాలు ఉన్నాయని వివరించారు. రక్తదానం మహాదానం, రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి, కాపాడుకోండని హితవు పలికారు. ఈ శిబిరంలో సాయి తేజ, విజయ్ కుమార్, రోహన్ చారి,మహ్మద్ ఫిరోజ్, ఫయాజ్ ఖాన్, శివ, బల్వీర్, కిరణ్, శివంజీ, వెంకటేష్, మన్నెం, భాను, రాజు తో పాటు ఇంకో 10 మంది రక్తదానం చేశారు.

## మాజీ సీఎంను కలిసిన బిసిసెల్ అధ్యక్షుడు అంజి

**రాయికోడ్ జూన్ 27 (జనం సాక్షి,)**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర రావును గురువారం అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో రాయికోడ్ మండల బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు అంజి తన అనుచరులతో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంజి మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. పార్టీ బలోపేతానికి



కృషి చేయాలని బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తమతో చెప్పారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఎల్లప్ప, సిరాజ్ రెడ్డి, సల్మాన్ పటేల్, ధర్మపూర్ గ్రామ అధ్యక్షులు హనుమంతరావు పటేల్ తదితరులు ఉన్నారు